ఆకాశవాణి హైదరాబాద్ కేంద్రం

ప్రాంతీయ వార్తా విభాగం

జాతీయ వార్తలు

తేదీ. 26.04.2026 సమయం. 12.30 గంటలు

ముఖ్యాంశాలు

1. **పౌర అణు విద్యుత్ ఉత్పత్తి కార్యక్రమం అభివృద్ధి ద్వారా జాతి నిర్మాణం వేగవంతంగా జరుగుతోందని ప్రధానమంత్రి నరేంద్ర మోదీ అన్నారు. ఈ రోజు ఆకాశవాణి ద్వారా మన్ కీ బాత్ 133వ సంచికలో ప్రధానమంత్రి మాట్లాడారు.**
2. **ప్రపంచంలోనే అతి పెద్ద జనగణన కార్యక్రమమైన 2027 సెన్సస్ లో ప్రతి ఒక్కరూ పాలుపంచుకోవాలని ప్రధానమంత్రి పిలుపునిచ్చారు.**
3. **మన దేశంలో గోధుమ ఉత్పత్తికి ఎటువంటి అంతరాయం కాలగలేదని, గోధుమల సాగు పటిష్టంగా కొనసాగుతోందని ప్రభుత్వం స్పష్టం చేసింది.**
4. **ఐపిఎల్ క్రికెట్ లో ఈ రోజు** గుజరాత్ టైటాన్స్‌తో చెన్నై సూపర్ కింగ్స్, కోల్‌కతా నైట్ రైడర్స్‌తో లక్నో సూపర్ జెయింట్స్ తలపడతాయి.

--------------------------------

**PM - MANN KI BAAT**

తమిళనాడులోని కల్పక్కంలో ఉన్న ఫాస్ట్ బ్రీడర్ రియాక్టర్ 'క్రిటికాలిటీ' స్థితిని సాధించి, దేశం గర్వించేలా చేసిన అణు శాస్త్రవేత్తలను ప్రధానమంత్రి నరేంద్ర మోదీ ఈరోజు అభినందించారు. ఆకాశవాణి ద్వారా నెలనెలా చేసే 'మన్ కీ బాత్' ప్రశంగాల పరంపరలో 133 వ సంచికలో ఈరోజు దేశ ప్రజలను ఉద్దేశించి ప్రసంగిస్తూ, ఒక రియాక్టర్ మొదటిసారిగా స్వయం-స్థిరమైన న్యూక్లియర్ చైన్ చర్యను విజయవంతంగా సాధించడాన్నే 'క్రిటికాలిటీ' అంటారని ఆయన వివరించారు. ఈ దశ రియాక్టర్ తన కార్యకలాపాలను ప్రారంభించినట్లు సూచిస్తుంది. భారత అణుశక్తి ప్రయాణంలో ఇదొక చారిత్రాత్మక మైలురాయి అని ప్రధానమంత్రి అభివర్ణించారు.

**S/M – PM MODI**

పూర్తిగా స్వదేశీ సాంకేతికతతో నిర్మించిన ఈ బ్రీడర్ రియాక్టర్ కేవలం ఇంధనం ఉత్పత్తి

చేయడమే కాకుండా, భవిష్యత్తు అవసరాల కోసం కొత్త ఇంధనాన్ని కూడా తయారు చేస్తుందని పేర్కొన్నారు. మార్చి 2024లో కల్పక్కంలో ఈ రియాక్టర్ కోర్ లోడింగ్‌ను తాను స్వయంగా వీక్షించిన విషయాన్ని ఆయన గుర్తుచేసుకున్నారు. భారత అణు కార్యక్రమానికి అమూల్యమైన సహకారం అందించిన ప్రతి ఒక్కరినీ ఆయన అభినందించారు. దేశ శాస్త్రవేత్తలు పౌర అణు కార్యక్రమాన్ని ముందుకు తీసుకెళ్తూ దేశ నిర్మాణంలో గణనీయమైన పాత్ర పోషిస్తున్నారని ప్రధానమంత్రి  అన్నారు. దీనివల్ల పారిశ్రామిక వృద్ధి, ఇంధన రంగం   ఆరోగ్య రంగం ఎంతగానో ప్రయోజనం పొందుతున్నాయని తెలిపారు. వ్యవసాయం నుండి ఆధునిక ఆవిష్కర్తల వరకు అందరికీ భారత సివిల్ అణు కార్యక్రమం సహాయపడుతోందని ఆయన జోడించారు. పవన విద్యుత్ శక్తి గురించి కూడా మాట్లాడిన ప్రధానమంత్రి  మోదీ, ఈ శక్తి భారతదేశాన్ని ముందుకు నడిపిస్తోందని అన్నారు. పవన విద్యుత్ రంగంలో భారత్ ఇటీవల ఒక ప్రధాన మైలురాయిని చేరుకోవడం పట్ల ఆయన సంతోషం వ్యక్తం చేశారు. ప్రస్తుతం భారతదేశ పవన విద్యుత్ ఉత్పత్తి సామర్థ్యం 56 గిగావాట్లకు పైగా చేరుకుందని తెలిపారు. గత ఏడాది కాలంలోనే దాదాపు 6 గిగావాట్ల కొత్త సామర్థ్యాన్ని అదనంగా చేర్చినట్లు మోదీ చెప్పారు. పవన విద్యుత్ సామర్థ్యంలో భారత్ ప్రపంచంలోనే నాలుగో స్థానంలో ఉంటూ వేగంగా పురోగమిస్తోందని ఆయన అన్నారు. గుజరాత్, తమిళనాడు, మహారాష్ట్ర   రాజస్థాన్ వంటి అనేక రాష్ట్రాలు ఈ రంగంలో కొత్త బాటలు వేస్తున్నాయని మోదీ పేర్కొన్నారు. గుజరాత్‌లోని కచ్, పటాన్   బనస్కాంత వంటి ప్రాంతాలలో భారీ పునరుత్పాదక ఇంధన పార్కులు ఏర్పాటు అవుతున్నాయని తెలిపారు.

## S/M – PM MODI

ఈ నూతన అవకాశాల ద్వారా యువతకు ఉపాధి మార్గాలు లభిస్తుండటం పట్ల ప్రధానమంత్రి సంతృప్తి వ్యక్తం చేశారు. భారతదేశ అభివృద్ధికి సౌర   పవన శక్తి ఎంతో అవసరమని ఆయన పేర్కొన్నారు. విద్యుత్తును ఆదా చేయాలని   స్వచ్ఛమైన ఇంధనాన్ని అలవర్చుకోవాలని ఆయన ఉద్ఘాటించారు.

ప్రధానమంత్రి నరేంద్ర మోదీ ప్రస్తుతం జరుగుతున్న జనగణన ప్రచారం గురించి ప్రముఖంగా

ప్రస్తావించారు. ప్రపంచంలోనే అతిపెద్ద జనగణన అయిన ఈ కార్యక్రమం పట్ల ప్రతి భారతీయుడు అవగాహన కలిగి ఉండాలని ఆయన కోరారు. 'జనగణన 2027'ను డిజిటల్‌గా మార్చామని, మొత్తం సమాచారాన్ని నేరుగా డిజిటల్ రూపంలోనే నమోదు చేస్తున్నామని మోదీ వివరించారు. ఇంటింటికీ వెళ్లే ఎన్యూమరేటర్లు సమాచారాన్ని నమోదు చేయడానికి మొబైల్ యాప్‌ను ఉపయోగిస్తున్నారని తెలిపారు.

ఈసారి జనగణన ప్రక్రియను మరింత సులభతరం చేశామని, ప్రజలు తమ సమాచారాన్ని స్వయంగా నమోదు చేసుకునే సౌకర్యాన్ని కల్పించామని ప్రధానమంత్రి  పేర్కొన్నారు. ఎన్యూమరేటర్ ఇంటికి రావడానికి 15 రోజుల ముందే ప్రజల కోసం ఈ సౌకర్యం అందుబాటులోకి వస్తుందని, తమకు అనుకూలమైన సమయంలో సమాచారాన్ని నమోదు చేసుకోవచ్చని చెప్పారు. ఈ ప్రక్రియ పూర్తయిన తర్వాత, వారి మొబైల్ లేదా ఈమెయిల్ ఐడికి ఒక ప్రత్యేక ఐడి వస్తుందని వివరించారు. ఆ తర్వాత ఎన్యూమరేటర్ ఇంటికి వచ్చినప్పుడు, ఆ ఐడిని చూపించి సమాచారాన్ని ధృవీకరించుకోవచ్చని తెలిపారు. దీనివల్ల సమయం ఆదా అవ్వడమే కాకుండా ప్రక్రియ సరళతరమవుతుందని మోదీ అన్నారు.

**S/M – PM MODI**

మే నెల బుద్ధ పూర్ణిమ వంటి పవిత్రమైన వేడుకతో ప్రారంభమవుతోందని, మే ఒకటో తేదీన దీనిని జరుపుకుంటున్నామని ప్రధానమంత్రి  మోదీ పేర్కొన్నారు. భగవాన్ బుద్ధుని సందేశం నేటికీ అంతే సందర్భోచితంగా ఉందని చెబుతూ అందరికీ శుభాకాంక్షలు తెలియజేశారు. నేడు ప్రపంచం ఎదుర్కొంటున్న ఉద్రిక్తతలు    సంఘర్షణల మధ్య బుద్ధుని బోధనలు మరింత ముఖ్యమైనవిగా మారాయని ఆయన అన్నారు.

**S/M – PM MODI**

గత కొన్నేళ్లుగా దేశంలోని వివిధ ప్రాంతాల నుండి ప్రకృతి పరిరక్షణకు సంబంధించిన స్ఫూర్తిదాయక కథనాలు వెలుగులోకి వస్తున్నాయని మోదీ అన్నారు. 'మన్ కీ బాత్' శ్రోతలతో ఆయన కొన్ని ఉదాహరణలను పంచుకున్నారు. వర్షాకాలం ముగియగానే లక్షలాది ఫ్లెమింగో పక్షులు వచ్చే కచ్‌లోని రాన్ గురించి ఆయన మాట్లాడారు. ఉత్తరప్రదేశ్‌లోని తెరాయ్ ప్రాంతం గురించి కూడా మోదీ ప్రస్తావించారు, అక్కడ పంట కోతల సమయంలో ఏనుగుల

మందలు గ్రామాల సమీపానికి వస్తుంటాయి. దీనివల్ల సంఘర్షణలు పెరిగే ప్రమాదం ఉందని, అయితే ఇప్పుడు ఉత్తరప్రదేశ్‌లో "గజ మిత్ర" వంటి ప్రయత్నాలు ప్రారంభమయ్యాయని ఆయన చెప్పారు. వెదురు రంగంలో ఈశాన్య రాష్ట్రాలు సాధించిన విజయం గురించి కూడా ప్రధానమంత్రి మాట్లాడారు.

గణతంత్ర దినోత్సవ వేడుకల్లో 'బీటింగ్ రిట్రీట్' ఒక ముఖ్యమైన భాగమని, ఈ కార్యక్రమం వివిధ బ్యాండ్ల వైవిధ్యభరితమైన సంగీత సంప్రదాయాలను ప్రదర్శిస్తుందని ఆయన అన్నారు.. ఈ ఏడాది బీటింగ్ రిట్రీట్ వేడుకలో వైమానిక దళం, సైన్యం, నౌకాదళం సిఏపిఎఫ్ బ్యాండ్‌లు అద్భుతమైన ప్రదర్శనలు ఇచ్చాయని, బీటింగ్ రిట్రీట్ సంగీతం ఇప్పుడు 'వేవ్స్' ఓటీటీలో అందుబాటులో ఉందని ప్రధానమంత్రి ప్రకటించారు.

**S/M – PM MODI**

నేషనల్ ఆర్కైవ్స్ ఆఫ్ ఇండియా 20 కోట్లకు పైగా అమూల్యమైన పత్రాలను డిజిటలైజ్ చేసి ప్రజలకు అందుబాటులోకి తెచ్చిందని ప్రధానమంత్రి చెప్పారు. మే 9వ తేదీన దేశం గురుదేవ్ రవీంద్రనాథ్ ఠాగూర్ జయంతిని జరుపుకోనుంది.. రవీంద్ర సంగీత ప్రభావం నేటికీ ప్రపంచవ్యాప్తంగా కొనసాగుతోందని ఆయన అన్నారు.

**NSD**

---------------------------

**SECOND PHASE OF POLLING IN WB**

పశ్చిమ బెంగాల్ అసెంబ్లీ ఎన్నికల రెండో దశ కోసం ఎన్నికల సంఘం అపూర్వమైన భద్రతా చర్యలను చేపట్టింది. ఏ ఎన్నికల్లోనూ లేని విధంగా మొదటిసారిగా కెమెరాలు అమర్చిన డ్రోన్లను ఉపయోగించడంతో పాటు, రాష్ట్రవ్యాప్తంగా మొత్తం 2,321 కంపెనీల కేంద్ర బలగాలను మోహరిస్తున్నారు.

**NSD**

---------------------------

**GOVT- WHEAT PRODCUTION**

2025-26 గోధుమ ఉత్పత్తికి సంబంధించి కొన్ని మీడియా కథనాలపై ప్రభుత్వం స్పష్టతనిచ్చింది. కొన్ని ప్రాంతాల్లో వాతావరణ సవాళ్లు ఎదురైనప్పటికీ, దేశంలో గోధుమ

ఉత్పత్తి నిలకడగా ఉందని స్పష్టం చేసింది. సుమారు 33.4 మిలియన్ హెక్టార్లకు పైగా విస్తీర్ణంలో పంట సాగు జరిగిందని, ఈ సీజన్‌లో ఎక్కడా పెద్దగా తెగుళ్లు లేదా వ్యాధుల ప్రభావం కనిపించలేదని వ్యవసాయ   రైతు సంక్షేమ మంత్రిత్వ శాఖ పేర్కొంది.

**NSD**

**--------------------------**

**DAY TRUMP ATTACK**

వాషింగ్టన్ డీసీలోని ఒక హోటల్ బాల్‌రూమ్ వెలుపల ఆయుధాలతో వచ్చిన ఒక వ్యక్తి కాల్పులు జరపడంతో, వైట్ హౌస్ కరస్పాండెంట్స్ వార్షిక విందులో ఉన్న అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్      ఇతర ఉన్నతాధికారులను భద్రతా సిబ్బంది సురక్షితంగా బయటకు తరలించారు. గత రెండేళ్లలో ట్రంప్‌పై జరిగిన మూడో హత్యాయత్నం ఇది.

**NSD**

**--------------------------**

**IPL CRICKET**

ఐపీఎల్ క్రికెట్‌లో ఈరోజు జరగనున్న మ్యాచ్‌ల్లో, చెన్నైలోని ఎంఏ చిదంబరం స్టేడియంలో గుజరాత్ టైటాన్స్‌తో చెన్నై సూపర్ కింగ్స్ తలపడనుంది. రెండో మ్యాచ్‌లో లక్నోలోని ఏకానా స్టేడియంలో కోల్‌కతా నైట్ రైడర్స్‌తో లక్నో సూపర్ జెయింట్స్ తలపడనుంది.

**NSD**

**--------------------------**

**PM - MANN KI BAAT:** Prime Minister Narendra Modi today lauded the country’s nuclear scientists for enhancing India's pride with the Fast Breeder Reactor in Kalpakkam, Tamil Nadu, achieving Criticality. Addressing the nation in his Mann Ki Baat programme on Akashvani, Mr Modi said Criticality is the stage during which a reactor successfully attains a self-sustaining nuclear chain reaction for the first time. This stage signifies the reactor entering the operational phase.  Prime Minister Modi termed this a historic milestone in India's nuclear energy journey. He highlighted that the nuclear reactor is built entirely using indigenous technology. He elaborated that in addition to generating energy, the Breeder Reactor also produces new fuel for the future. He recalled witnessing the core loading of the reactor in Kalpakkam in March 2024. He

congratulated everyone who had made invaluable contributions to India's nuclear programme. The Prime Minister said the nation's scientists are advancing the Civil Nuclear Programme and making a significant contribution to nation-building. He said this has benefited industrial growth, the energy sector, and the healthcare sector. He added that India's Civil Nuclear Programme has helped everyone from agriculture to modern innovators. Prime Minister Modi also spoke about the power of wind energy, saying that this power is propelling India forward. He was pleased to note that India has recently achieved a major milestone in wind energy. India's wind energy generation capacity has now exceeded 56 gigawatts. Mr. Modi underlined that in the last year alone, nearly 6 gigawatts of new capacity have been added. He said India is progressing rapidly in wind energy, ranking fourth in the world in wind energy capacity. Mr Modi highlighted that many States in the country, including Gujarat, Tamil Nadu, Maharashtra, and Rajasthan, are blazing a trail in this sector. Large renewable energy parks are coming up in areas such as Kutch, Patan, and Banaskantha in Gujarat. The Prime Minister expressed satisfaction that the youth are benefiting from new opportunities and avenues for employment. He stated that solar and wind energy are essential for India's development

In today's episode of Mann Ki Baat, Prime Minister Modi highlighted the ongoing Census campaign. He said every Indian must be aware of the Census campaign, which is the world's largest census. Mr Modi elaborated that the Census 2027 has been made digital and all information is being recorded directly in digital form. The enumerators going door-to-door have a mobile app to enter all the information. The Prime Minister noted that the Census has been made easier this time, wherein people can enter their information themselves. This facility will open for people 15 days before the enumerator's arrival. People can enter the information as per their convenience. After completing the process, they will receive a special ID on their mobile or email. Later, when the enumerator visits their home, people can verify the information by showing this ID. Mr Modi said this will save time and simplify the process. He shared that in States where self-enumeration has been completed, Census staff have also begun enumerating households. House listings for approximately one crore, twenty lakh families have been completed so far. He said the national census is not just a government task, but the responsibility of everybody. He said people's participation is crucial and assured that the information provided is completely secure, confidential, and protected with digital

security. He urged everyone to participate in this process and make Census 2027 a success.

Mr Modi said the month of May is beginning on a pious note with Buddha Purnima being celebrated on the first of May. He extended his best wishes to all, saying that the message of Lord Buddha remains as relevant today. He said Buddha’s teachings have become even more important amid the tensions and conflicts the world is going through today. Mr Modi noted that during the last few years, inspiring stories of nature conservation have emerged from different parts of the country. He shared some examples with the listeners of 'Mann Ki Baat' today. He spoke about the Rann of Kutch, where lakhs of flamingos arrive every year as soon as the monsoons end. He said the entire area turns pink, and, therefore, the name 'Flamingo City' has been given. Mr Modi also mentioned the Terai region of Uttar Pradesh, where herds of elephants approach villages during the harvest season. He said this increases the risk of conflict, but efforts like "Gaj Mitra" have now begun in Uttar Pradesh. Villagers themselves form teams to monitor elephants and alert people in time. This is reducing conflict and increasing public trust.

The Prime Minister shared a piece of good news from Central India, highlighting the reappearance of blackbucks in Chhattisgarh. He said 'their numbers had dwindled significantly, but continued efforts have led to increased conservation. Today, they are once again seen roaming the open fields.'

The Prime Minister also spoke about the success of the Northeast in the Bamboo sector. He elaborated that what was once viewed as a burden is now giving new impetus to employment, business, and innovation.

Prime Minister Modi emphasised that Beating Retreat is an important part of the festivities of the Republic Day. He said this ceremony showcases the diverse musical traditions of different bands. Mr Modi noted that over the past few years, the inclusion of Indian music has increased, which is being liked by people across the country. This year's Beating Retreat ceremony was also memorable, with the Air Force, Army, Navy, and CAPF bands giving excellent performances. The Prime Minister announced that a highly commendable initiative has been undertaken, and

the music of Beating Retreat is available on WAVES OTT.The Prime Minister also shared that the National Archives of India has digitised and made public over 20 crore invaluable documents. He highlighted that these documents include 7th-century Gilgit manuscripts written on Bhoj Patra, and an interesting 8th-century text, Siribhoovalay. The documents also include some significant letters related to Rani Lakshmibai, revealing some decisions she made in 1857. There are many documents related to Netaji's life, the Azad Hind Fauj, and his speeches. Many documents are related to Pandit Madan Mohan Malaviya, including important information related to the establishment of BHU and the Hindi Sahitya Sammelan. Many unique documents related to the Constituent Assembly are also available.

The nation will celebrate Gurudev Rabindranath Tagore's birth anniversary on the 9th of May on the occasion of 'Pochishe Boishakh'. Mr Modi paid tributes to Gurudev Tagore, saying he was a multifaceted personality who shaped many renowned institutions. He said Gurudev Tagore advocated for industries that provided sustainable employment and benefited villages. He added that the influence of Rabindra Sangeet continues worldwide even today. The Prime Minister said that the month of May also reminds everyone of the First War of Independence of 1857. He saluted all the brave freedom fighters who awakened the spirit of patriotism among the people.

**GOVT- WHEAT PRODCUTION:** In response to certain media reports regarding the wheat production scenario for 2025-26, the Government has clarified that the wheat production remains mixed and resilient in the country, despite weather-related challenges in some regions. The Ministry of Agriculture and Farmers Welfare, said that the wheat season has been supported by strong adaptive measures taken by farmers. It added that the crop was sown across an estimated over 33.4 million hectares, with no reported incidence of major insect pests or diseases during the season. Increased early and timely sowing also contributed to a rise in acreage compared to last year. However, the crop experienced heat stress due to unusually high temperatures in February, which reduced grain filling duration and yield.

**DAY TRUMP ATTACK:** US President Donald Trump and other top White

House officials were evacuated unharmed from the annual dinner of White House correspondents after a man armed with multiple weapons fired shots outside the ballroom of a hotel in Washington DC. Secret Service officials and other security personnel covered the President, First Lady Melania Trump, Vice President J D Vance, and the Second Lady Usha Vance and escorted them out of the ballroom. Several guests at the dinner.

## IPL CRICKET

In IPL Cricket, Sunrisers Hyderabad defeated Rajasthan Royals by 5 wickets at the Sawai Mansingh Stadium in Jaipur last night. Chasing a target of 229 runs set by the Royals, Sunrisers reached the target in just 18.3 overs. Ishan Kishan was the top scorer for the visitors with 74 off 31 balls. Abhishek Sharma scored 57 runs. Put into bat first, riding on a blistering knock of 103 off 37 balls by Vaibhav Sooryavanshi, the Royals posted 228 for 6 in the stipulated 20 overs.

Earlier, in an another match, Punjab Kings defeated Delhi Capitals by six wickets at the Arun Jaitley Stadium in New Delhi. Punjab Kings achieved the target of 265 runs in 18.5 overs, which is the record for the highest successful run chase in T20 cricket history.

In a double-header today, Chennai Super Kings will host Gujarat Titans at the MA Chidambaram Stadium in Chennai. In the second match of the day, Lucknow Super Giants will take on Kolkata Knight Riders at the Bharat Ratna Shri Atal Bihari Vajpayee Ekana Cricket Stadium in Lucknow.

## SECOND PHASE OF POLLING IN WB

The Election Commission has rolled out unprecedented security measures for the second phase of the assembly polls. Apart from using drones fitted with camera for the first time ever in any election a total of 2,321 companies of central forces are being deployed across the state, supported by 142 general observers, 95 police observers, and 100 expenditure observers.

Kolkata will see the highest deployment, with 273 companies under its police jurisdiction.